

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

# కేంద్ర బలగాలతో సమావేశమైన ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి

**వనపర్తి క్రైం, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** కేంద్ర బలగాల అధికారులు, సిబ్బందితో బ్రీఫింగ్ సెషన్ నిర్వహణ పై జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ పై కేంద్ర బలగాలు, జిల్లా పోలీసులతో కలిసి ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఎన్నికల తరువాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగ పని చేయాలని సూచించారు. ఓటర్లకు భయాందోళనలు చెందకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు భరోసా కల్పించాలని ఆదేశించారు. ఎన్నికల రోజు, ఎన్నికల తరువాత బందోబస్త్ విధులు నిర్వర్తించాలని, ఎన్నికల రోజు, క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో స్టాటిక్ బందోబస్త్, మిగతా ఫోర్స్ రూట్ బందోబస్త్, అత్యవసర పరిస్థితి సమయంలో సక్రమంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎస్.ఎస్.టి టీమ్స్ విధులు, నకాబంది విధుల నిర్వహణ పై వివరించారు. కీలకమైన పాయింట్‌ల వద్ద సెంట్రల్ ఫోర్స్ సిబ్బందిని ఉంచడం జరుగుతుంది అన్నారు. కేంద్ర బలగల ఉండడానికి సరైన వసతి ఏర్పాట్లు చేయాలని, వారితో కలిసి పనిచేయాలని వనపర్తి డి.ఎస్.పి ఆనంద రెడ్డిని ఆదేశించారు. చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వర్తించే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అదేవిధంగా వనపర్తి సీఐ శ్రీ మహేశ్వర్, కొత్తకోట సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఆత్మకూరు సిఐ శ్రీ రత్నం, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు సిపీఎఫ్ అధికారులకు పరిచయం అనంతరం సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమాండెంట్ (సి.ఏ.పి.ఎఫ్) రాబిన్, 13 సి కంపెనీ అసిస్టెంట్ కమాండెంట్ (సి.ఏ.పి.ఎఫ్) ప్రమోద్ జా, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాట నిలుపుకున్నాం.. మళ్లీ ఆశీర్వదించండి..

**వనపర్తిని జిల్లా చేశాం. పెబ్బేరులో మత్స్య కళాశాల ఏర్పాటు చేశాం**

**ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలలతో పాటు అదనంగా నర్సింగ్, వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలలు ఏర్పాటు**

**ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ వస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి**





సీఎం ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి.నిరంజన్ రెడ్డి

**వనపర్తిప్రతినిధి, అక్టోబర్25, ప్రభాతవార్త:** 2018 ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటప్రకారం వనపర్తి జిల్లా చేశాం.. ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలలతో పాటు అదనంగా నర్సింగ్, వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయడంతో పాటు.. పెబ్బేరులో మత్స్య కళాశాల ఏర్పాటు చేశామని. ఇచ్చిన మాట నిలుపుకున్నామని.. మళ్లీ ఎమ్మెల్యే ఎన్నికల్లో ఆశీర్వదించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో గురువారం నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ వస్తున్న నేపథ్యంలో బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తిలో సమీకృత మార్కెట్, టౌన్ హాల్, వ్యవసాయ మార్కెట్, గోదాంలు, మిషన్ భగీరథ పథకం కింద తాగునీరు అందిస్తున్నామని.. వనపర్తి రహదారుల విస్తరణ పూర్తి చేశామని.. ప్రతిష్టాత్మకంగా ఐటీ టవర్ నిర్మించుకోబోతున్నామని అన్నారు. 15 చెక్ డ్యాంలు పూర్తి చేసి, మరో 20 చెక్ డ్యాంలకు ప్రతిపాదనలు పంపామన్నారు. నియోజకవర్గంలో లక్ష 25 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో చెప్పినవి, చెప్పని పనులు చేశామని, కేసీఆర్ సభను విజయ వంతం చేయాలని మంత్రి. నిరంజన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహకార యూనియన్ సభ్యులు తిరుమల మహేష్, జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, కౌన్సిలర్ నాగన్న యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన ముత్యాల ప్రకాష్..

**తెలంగాణ భవన్‌లో మంత్రులు, కెటిఆర్, శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో చేరిక**



ముత్యాల ప్రకాష్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రులు కెటిఆర్, శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 25 ప్రభాతవార్త :** మాజీ మున్సిపల్ ఛైర్మన్, డిసిసి మాజీ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల ప్రకాష్ మంత్రులు కెటిఆర్, శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో అధికార బిఆర్ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి కెటిఆర్ ముత్యాల ప్రకాష్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడైన ప్రకాష్ లాంటి వారు ఆ ఆర్టీని వీడి బిఆర్ఎస్‌లో చేరడం పై మంత్రులు స్వాగతించారు. ముత్యాల ప్రకాష్‌కు సముచిత స్థానం కల్పించడంతో పాటు ఆయన సేవలను పార్టీ వినియోగించుకుంటుందని మంత్రులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ మార్కెట్ కమిటి ఛైర్మన్ ఎంఎ రెహ్మాన్ ఉన్నారు.

**ఇంతటి అభివృద్ధిని ఎప్పుడూ చూడలేదు : ముత్యాల ప్రకాష్**

కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పని చేశానని, మున్సిపల్ ఛైర్మన్‌గా ఉన్నానని అయినా ప్రస్తుతం తెలంగాణలో కొనసాగుతున్నంత అభివృద్ధి, సంక్షేమాన్ని గతంలో ఎప్పుడూ చూడలేదని బిఆర్ఎస్ పార్టీలో చేరిన ముత్యాల ప్రకాష్ తెలిపారు. తాను 1975 నుంచి 2005 వరకు డిసిసి కోశాధికారిగా, 2005 నుంచి 2012 వరకు డిసిసి అధ్యక్షునిగా పని చేశానని, 2000 నుంచి 2005 వరకు మహబూబ్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్‌గానూ బాధ్యతల్లో ఉన్నానని ఆయన వివరించారు. సుదీర్ఘకాలం కాంగ్రెస్‌లో ఉన్నప్పటికి అప్పట్లో ఇంతటి అభివృద్ధి ఊహించడమే సాధ్యం కాదన్నారు. కనివిని ఎరుగని విధంగా సీఎం కెసిఆర్, కెటిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణలో, మహబూబ్‌నగర్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చేస్తున్న అభివృద్ధిని చూసి అధికార పార్టీలో చేరినట్లు ఆయన వెల్లడించారు. రాబోయే ఎన్నికల్లో మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌లను లక్ష ఓట్లకు పైగా మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు.

# ఐఆర్ఎస్ బాల్‌రామ్‌నాయక్ తండ్రి హున్యానాయక్ పెద్దకర్మలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత

**ఘన నివాళులర్పించిన కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పలువురు ప్రముఖులు**



నివాళులర్పించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఇతర నాయకులు

**బాలానగర్, అక్టోబరు 25 ప్రభాతవార్త :** బాలానగర్ మండలం తిరుమలగిరి గ్రామంలో ఐఆర్ఎస్ అధికారి బాల్‌రామ్‌నాయక్, బాలానగర్ ఉమ్మడి మండల ఏఎంసి ఛైర్మన్ రజిని జగన్నాయక్, రాజాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌నాయక్ తండ్రి అయిన హున్యానాయక్ పెద్దకర్మలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కూతురు, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. బుధవారం ఈ మేరకు జడ్చర్ల ఎమ్మెల్యే డా. లక్ష్మారెడ్డితో కలిసి హున్యానాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. టిజిసిసి రాష్ట్ర ఛైర్మన్ వాల్యానాయక్, ఉమ్మడి జిల్లా డిసిఎంఎస్ ఛైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, పార్టీ శ్రేణులు, నాయకులు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా జరగాలి..

**జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్**




అధికారులతో సమావేశమైన జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా జరగాలని జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటస్టిక్ సర్విలియాన్స్ టీంలు ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి రోజు కేటాయించిన స్థలంలో ఉంటూ పకడ్బందీగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పట్టుకున్న నగదు ఆభరణాలు ఉంటే 12 గంటల లోపు జిల్లా సీజర్ రిలీజ్ కమిటీకి అప్పగించాలని అతదికూడా మేజిస్ట్రియల్ అధికారి ద్వారానే జరగాలని సూచించారు. సరైన పత్రాలు చూపించిన వారికి రిలీజ్ కమిటీ ద్వారా వెంటనే తిరిగి అప్పగించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల ఫిర్యాతులు వస్తె వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా రాజకీయ పార్టీలకు అవసరమైన ప్రచార అనుమతులు సకాలంలో పూర్తి చేసి అందుకు సంబంధించిన వ్యయం ఎప్పటికప్పుడు గణాంక అధికారికి అప్పగించడం జరగాలని తెలిపారు. విధులు పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. రిటర్నింగ్ అధికారి ఎస్. తిరుపతి రావు, సీజర్ రికిజింగ్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో పద్మావతి, జిల్లా నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# నిరీక్షణలో.. ఆశావహులు..!!



**- దేవరకద్రపై ఎటూ తేల్చని బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అధిష్టానాలు.. - అందరి దృష్టి దేవరకద్రపైనే..**



**భూత్పూర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లాలో కొత్తగా ఏర్పడిన దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గంపైనే అందరూ గురి పెట్టారు. అందిరి చూపు ఈ దేవరకద్ర అసెంబ్లీపైనే ఉందని చెప్పాలి. ఆరు మండలాలతో ఏర్పడిన ఈ అసెంబ్లీ స్థానం నుంచి టికెట్లు ఆశించేవారి సంఖ్య ఎక్కువగానే ఉంది. అధికార పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని సీఎం కేసీఆర్ పక్షం రోజుల క్రితమే ప్రకటించగా, ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీలు ఇంత వరకు అభ్యర్థుల్ని ప్రకటించడంలో కొంత జాప్యం వహిస్తుండడంతో టికెట్లనాశించే అభ్యర్థులు నిరీక్షణలో కాలాన్ని వెల్లదీస్తున్నారు. ఇటు ప్రచారం చేసుకోలేక, తామే అభ్యర్థులమని అటు బయట చెప్పుకోలేక లోలోన సతమతమౌతున్నారు. దేవరకద్ర అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ నుంచి డీసీసీ అధ్యక్షుడు, ప్రముఖ హైకోర్టు న్యాయవాది జి. మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్), సీనియర్ నాయకుడు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ ప్రముఖంగా పోటీపడుతున్నారు. వీరికి తోడుగా మరో రాష్ట్ర కార్యదర్శి కొండా ప్రశాంత్‌రెడ్డి కూడా రేస్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. డీసీసీ అధ్యక్షుడుగా కొనసాగుతున్న జీఎంఆర్ తన సొంత నియోజకవర్గం దేవరకద్రలో తనకు పలుకుబడి ఉందని అధిష్టానం ముందు ముఖ్యంగా టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డితో పలుమార్లు చర్చించినట్లు తెలుస్తోంది. అభ్యర్థిగా ప్రకటించకపోయినప్పటికి డీసీసీ అధ్యక్షుని హోదాలో నియోజకవర్గంలో ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా స్పందిస్తూ కార్యకర్తల్ని కూడగట్టుకోవడంలో జీఎంఆర్ కొంతవరకు సఫలుడవుతున్నాడని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అభ్యర్థిగా కాకుండా డీసీసీ అధ్యక్షుడుగా నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో కలియతిరుగుతూ పరోక్ష ప్రచారానికి శ్రీకారం చుడుతున్నారు. ఇక కాంగ్రెస్‌లోనే సీనియర్ నాయకుడు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ తనదైన శైలిలో పరోక్ష ప్రచారం చేస్తూ కార్యకర్తల్లో తనకంటూ ఓ ముద్రను వేసుకున్నారు. కాటంకు దేవరకద్రతో పాటు అడ్డాకుల, భూత్పూర్‌లలో కార్యకర్తలతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తల కొంత ఓటు బ్యాంకు ఉన్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. వీరిద్దరిలో అధిష్టానం టికెట్ ఎవరికిస్తారన్నదీ ప్రశ్నార్థకంగా మిగిలింది. గడిచిన వారం, పది రోజులుగా కాటం డీల్లీలోనే మకాం వేసి అధిష్టానంతో టచ్‌లో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. వీరితో పాటు కాంగ్రెస్ మరో నేత, రాష్ట్ర కార్యదర్శి కొండా ప్రశాంత్‌రెడ్డి కూడా దేవరకద్ర సీటుపై కన్నేసి ఉంచినట్లు తెలుస్తోంది. ఇక బీజేపీ నుంచి ఈ స్థానం నుంచి బీజేపి ఎన్ఆర్ఐ కోర్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరిస్తోన్న డోకూర్ పవన్‌కుమార్ రెడ్డితో పాటు మరో రాష్ట్ర కార్యదర్శి ఎగ్గని నర్సింహులు సాగర్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వి సుదర్శన్‌రెడ్డిలు ప్రధానంగా పోటీపడుతుండగా మరో కార్యవర్గ సభ్యుడు మద్దిగట్ల రవీందర్‌రెడ్డి, దేవరకద్ర బాలన్న టికెట్ ఆశిస్తున్నవారిలో ప్రధానంగా చెప్పుకోవచ్చు. అయితే వీరిలో ఎవరివైపు కేంద్ర అధిష్టానం మొగ్గుచూపుతుందో వేచిచూడాల్సి ఉంది. డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి ఒకవేళ పోటీ నుంచి తప్పుకుంటే అధిష్టానం ఎగ్గని, సుదర్శన్‌రెడ్డిలలో ఎవరో ఒకరికి టికెట్ కేటాయించవచ్చనే ఊహాగానాలు వినవస్తున్నాయి. ఎగ్గని, సుదర్శన్‌రెడ్డిలు ఆర్థికంగా బలమైన అభ్యర్థులని పలువురు భావిస్తున్నారు. ఇక అధికార పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అభ్యర్థిగా ప్రకటించకమునుపే గ్రామగ్రామాన్ని చుడుతూ స్థానిక నేతలతో మమేకమై ప్రజల్లో చొచ్చుకుపోతున్నారు. రెండు సార్లు విజయదుందుభి మోగించి ముచ్చటగా మూడో సారి విజయం సాధించి హాట్రిక్ కొట్టాలనే తపనలో ఎమ్మెల్యే ఆల విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

ఈ సారి ప్రచారంలో తన కుటుంట సభ్యులు కూడా పాలు పంచుకుంటున్నారు. ఎమ్మెల్యే సతీమణి ఆల మంజులు ఆయా మండలాల్లోని తండాలలో విస్తృతంగా పర్యటిస్తూ బతుకమ్మ సంబురాల్లో పాల్గొంటూ మహిళల ఓటు బ్యాంకును సాధించడంలో కొంత కృతక్రుత్యులయ్యారని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు ధీటుగా రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు, డబుల్ బెడ్ ఇళ్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా ఫించన్లు, గ్యాస్ సిలెండర్లపై ఆదా వంటి పథకాలతో బీఆర్ఎస్ ప్రచారంలో దూసుకెళ్తోందని చెబుతున్నారు. కాంగ్రెస్, బీజేపీలలో ఎవరికిచ్చినా కొంత రెబల్స్ బెడద ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అభ్యర్థి విషయంలో బీఆర్ఎస్ క్లీన్‌గా ఉండడంతో అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే బాహాటంగా ప్రజల్లోకి దూసుకెళ్తున్నారని చెప్పవచ్చు. ఒకవేళ కాంగ్రెస్, బీజేపీలు తమ అభ్యర్థుల్ని ప్రకటిస్తే ముక్కోణపు పోటీలో గెలుపెవరిదన్న మీమాంస ప్రతిఒక్కరిలో నెలకొంది.

# ప్రజా ఆశీర్వాదంతో లక్ష మెజార్టీతో గెలుస్తా..

**కుటుంబ సమేతంగా పాలకొండ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు**



పార్టీ పథకాలను వివరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 25 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో నుంచి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో లక్ష ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధిస్తామని రాష్ట్రఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. బుధవారం సర్వమత ప్రార్థనలు చేసిన అనంతరం ప్రచారం చేపట్టారు. మొదట బుధవారం ఉదయం 10.35 గం.లకు పాలకొండ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్వరి ఎంబి చర్చిలో కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్ రెవరెండ్ ఎస్ వరప్రసాద్ మంత్రిని ఆశీర్వదించారు. షాసాబ్ దర్గాలో పీఠాధిపతి సయ్యద్ అబ్దుల్ రజాక్ షాఖాద్రి ఆధ్వర్యంలో మంత్రి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మంత్రిని ఆశీర్వదించి శుభం కలగలని ఆశీర్వదించారు. గత పదేళ్లలో మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని వివరిస్తూ మంత్రి కుటుంబ సమేతంగా ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. మహిళలు ఎదురొచ్చి హారతులు పట్టి మంత్రికి ఘనస్వాగతం పలికారు. అధికార బిఆర్ఎస్ పార్టీకి ఓటువేసి అభివృద్ధికి అండగా నిలవాలని కోరారు. పాలకొండ కూడలిలో ప్రచార రథం నుంచి మంత్రి ప్రసంగించారు. ఒకప్పుడు తాగునీటికి కూడా ఇబ్బందులు పడిన మహబూబ్‌నగర్ నేడు రాష్ట్రంలోనే అత్యంత అభివృద్ధి చెందిన నియోజకవర్గంలో ఒకటని అన్నారు. పేదలకు ఎక్కడైతే కష్టం నష్టం జరుగుతుందో అక్కడ తాను ఉంటానని పేర్కొన్నారు. పాలకొండ ఒకప్పుడు మారుమూల గ్రామంగా ఉండేదని ఇప్పుడు మున్సిపాలిటీ పరిధిలోకి రాడమే కాకుండా సమీపంలోని అతిపెద్ద బైపాస్‌రోడ్డు, సెంట్రల్ లైటింగ్ వచ్చాయన్నారు. గత పది ఏళ్ల అభివృద్ధికి ఇది ఒక ఉదాహరణ మాత్రమే అన్నారు. రాష్ట్రంలోనే మొట్టమొదటి మెడికల్ కళాశాలతో పాటు నర్సింగ్ కళాశాల, పారా మెడికల్ కళాశాలతో పాటు నర్సింగ్ కళాశాల, పారా మెడికల్ కళాశాల తీసుకువచ్చామన్నారు. ఐటీ ఇచ్చేవారు ద్వారా సాఫ్ట్‌వేర్ కొలువులు, లిథియం గిగా పరిశ్రమ ద్వారా పదివేల ఉద్యోగాలు, ఫుడ్‌పార్కు ద్వారా వేలాది మందికి ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల జిఓ తీసుకువచ్చామని త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సీఎం కెసిఆర్ తీసుకవచ్చిన మేనిఫెస్టోలోని ప్రధానాంశాలైన దివ్యాంగులకు రూ. 6016, ఆసరా పింఛన్లు రూ. 5016, సన్నబియ్యం, పేద మహిళలకు రూ. నెలనెలా రూ. 3 వేల జీవనభృతి, ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత భీమా, రూ. 400లకే సిలిండర్, ప్రతి ఇంటికి సన్నబియ్యం తదితర పథకాలు ఖచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు. సీఎం కెసిఆర్ సహకారంతో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిచేసి ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ముంబయి, దుబాయి, పుణె వంటి దూర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఇక్కడే అంతకంటే మంచి ఉద్యోగాలు చేసుకునేలా చేస్తామని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ముత్యాల ప్రకాష్ లాంటి నేతలు వచ్చి ఆశీర్వదించడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి వెంట ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మతపెద్దలు ఉన్నారు.

# సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలి..



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

**నారాయణపేట ప్రతినిధి, అక్టోబరు 25 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సాధారణ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 30వ తేదీన ఉన్నందున జిల్లా సరిహద్దులో ఉన్న చెక్‌పోస్టుల వద్ద కేంద్ర సాయుధ బలగాలతో భద్రత పెంచడం జరిగింది. సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, చెక్ పోస్టు వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా సరిహద్దులో అంతరాష్ట్ర చెక్ పోస్టులు 7 అవి నారాయణపేటలో జలాల్‌పూర్ చెక్‌పోస్టు, ఎక్లాస్‌పూర్ చెక్‌పోస్టు దామరగిద్దలో, కాన్కుర్తి చెక్‌పోస్టు, ఉట్కూర్‌లో సమస్తాపూర్ చెక్‌పోస్టు, కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో కృష్ణ బ్రిడ్జి చెక్‌పోస్టు, చేగుంట చెక్‌పోస్టు, మాగనూరులో ఉజ్జెల్లి చెక్‌పోస్టు ఏర్పాటు చేయడం జరిగింది. అంతర్ జిల్లా సరిహద్దులో మరికల్‌లో లాలకోట చెక్‌పోస్టు, కోస్గిలో సంపల్లి మొదలగు చెక్ పోస్టుల వద్ద కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు జిల్లా పోలీసులతో పటిష్టంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నికల సమయంలో అక్రమంగా డబ్బు, మద్యం, బంగారం, ఇతర విలువైన వస్తువులు రవాణా చేయకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని, వాహనాల నంబర్ల రిజిస్టర్‌లో రికార్డు చేయాలని ఎస్పీ తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు జిల్లా ప్రజలు సహకరించాలని ఎస్పీ తెలిపారు.

# సీఎం పర్యటన సభాస్థలిని పరిశీలించిన రావుల..



**వనపర్తి క్రైం, అక్టోబర్ 25, ప్రభాత వార్త :** నేడు సీఎం కేసీఆర్ వనపర్తికి రానున్న సందర్భంగా సభాస్థలి ప్రాంతాన్ని అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను రావుల చంద్రశేఖర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్‌తో - మిగతా3లో..

# బతుకులు మారలే... కల్వకుంట్ల కుటుంబం బాగు పడింది...

**- రాజరిక పాలనకు చరమగీతం పాడుదాం...**

**- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి**

**- బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరిక**



కసిరెడ్డి, బాలాజీ సమక్షంలో పార్టీలో చేరుతున్న వెంకటాపూర్ సర్పంచ్ వెంకటేశ్వర్లు



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్ప డితే బడుగు, బలహీన వర్గాల బ్రతుకులు మారి రాష్ట్రం బాగు పడుతుందని ఎంతో మంది విద్యార్థులు, యువకులు అమరులై తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెడితే బడుగుల బ్రతుకులు మారలేదు కానీ కల్వకుంట్ల కుటుంబం బాగుపడిందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం కల్వకుర్తి మండలం వెంకటాపూర్, ఎల్లికట్ట గ్రామాల్లో జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు కసిరెడ్డి నారాయణరెడ్డి, ఠాకూర్ బాలాజీసింగ్‌లకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ గావించి గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ హయంలో నే సీసీ రోడ్లు, మసీద్, బీసీ కమ్యూనిటీ హాల్, ట్రాన్స్‌ఫార్మర్స్, ఇందిరమ్మ ఇండ్లు, చెక్ డ్యాంల వంటి అభివృద్ధి పనులను చేపట్టారని గుర్తు చేశారు. నేడు రాష్ట్రంలో కొనసాగుతున్న రాజరిక పాలనలో బీఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకులు కల్వకుంట్ల కుటుంబ అనుచరులు మాత్రమే బాగుపడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల ను అనుభవిస్తూ కోట్లు గడిస్తున్నారే తప్ప రాష్ట్రాభివృద్ధికి పాటు పడటం లేదని ఆయన విమర్శించారు. ఏ గ్రామంలో చూసిన అభివృద్ధి బీసీ బంధు, మైనార్టీ బంధు, దళితబంధు అనే పేర్లు వ్రాయడమే తప్ప ఏ ఒక్కరికి ఏ బంధు రాలేదని, రానున్న 40 రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందామని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన వెంకటాపూర్, ఎల్లికట్ట గ్రామాల సర్పంచ్‌లు వెంకటేశ్వర్లు, జాజాల రమాదేవి, యువ నాయకులు రాకేష్‌శర్మలు తమ అనుచర వర్గంతో కలిసి భారీ ఎత్తున కసిరెడ్డి నారాయణరెడ్డి, ఠాకూర్ బాలాజీసింగ్‌ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టకు పనిచేస్తామని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పిలుపునిచ్చారు. వెంకటాపూర్ గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో అభయాంజనేయుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు గావించారు. కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## త్వరలో జరిగే శాసనసభ ఎన్నికలకు ముందస్తుగా ఏర్పాట్లు చేసుకుని సిద్ధంగా ఉండాలి..

### జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ చీర్ల శ్రీనివాస్

**గద్వాల ప్రతినిధి,అక్టోబరు 25 ప్రభాతవార్త :** త్వరలో జరిగే శాసనసభ ఎన్నికలకు సంబంధించి ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకుని సిద్ధంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ చీర్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ చాంబర్‌లో ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎక్స్‌పెండిచర్ టీం ఎప్పటికప్పుడు అభ్యర్థుల ఖర్చుల వివరాలు తెలపాలన్నారు. ఎంసిఎంసి కమిటి పత్రికలలో,చానళ్లలో వచ్చిన పే న్యూస్,యాడ్స్ సమాచారం పంపాలన్నారు.అలాగే ఎస్ ఎస్‌టి,ఎఫ్ఎస్‌టి,సివిజిల్ నోడల్ అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. సి విజిల్‌లో జిల్లాస్థాయిలో వచ్చిన దరఖాస్తులను ఆధారాలతో పరిశీలించాలని సివిజిల్ అధికారిని ఆదేశించారు.జిల్లాకు ఎన్నికల పరిశీలకులు వచ్చిన సమయంలో వారికి పూర్తిస్థాయిలో వివరించేలా సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరు కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఏఓ వీరభద్రప్ప, ఎస్‌డిసి సుబ్రహ్మణ్యం, ఎక్స్‌పెండిచర్ టీం అధికారి విజయభాస్కర్, నారాయణ, ప్రియాంక, డిపిఆర్ఓ చెన్నమ్మ, సి సెక్షన్ అధికారి నరేష్ పాల్గొన్నారు.



## గద్వాల నియోజకవర్గంలో బిజెపికి బిగ్‌షాక్..

**గద్వాల ప్రతినిధి,అక్టోబరు 25 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరిత తిరుపతయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఘర్ వాపసి కార్యక్రమం సందర్భంగా మాజీ కౌన్సిలర్లు తుమ్మల నర్సింలు, భాస్కర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సరిత తిరుపతయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో గతంలో పనిచేసిన కార్యకర్తలు, నాయకులను ఆహ్వానిస్తున్నాం కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అందరూ కష్టపడి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేద్దామన్నారు. కాంగ్రెస్ పార్టీ బిసిలకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని కాంగ్రెస్ పార్టీ విజయానికి అందరు కలిసి పనిచేద్దామని చెప్పారు. కార్యక్రమంలో తిరుపతయ్య, శంకర్, ఇసాక్, నాగేందర్ యాదవ్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, షేక్ జమాల్, రాజేంద్ర, రాము, రాజశేఖర్, లక్ష్మణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం..

**అడ్డాకుల,అక్టోబరు 25 ప్రభాతవార్త :** మండలం బలీదుపల్లి గ్రామానికి చెందిన ఎర్రజమ్మని మరియమ్మ అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.దహన సంస్కరాల నిమిత్తం రూ. 5వేలు పంపగా స్థానిక నాయకులు మృతుని స్వగృహానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పద్మ నరసింహ, మాజీ ఎంపిపి దయాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు నరసింహ, యూత్ ప్రెసిడెంట్ శివ, నాయకులు శ్రీధర్, ఆంజనేయులు, చంద్రయ్య, కురుమూర్తి, జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.



## కిరాణా మర్చంట్స్ అసోసియేషన్‌లో లొల్లి..

### రెండుగా చీలిక ఒకరిపై ఒకరు ఆరోపణలు

**మక్తల్,అక్టోబరు 25 ప్రభాతవార్త :** పట్టణంలోని కిరాణ దుకాణ మర్చంట్స్ అసోసియేషన్‌లో లొల్లి మొదలైంది. పట్టణంలోని హోల్‌సేల్ వ్యాపారం నిర్వహించే వారితో చిన్న వ్యాపారస్తులు రిటైల్ సరుకులను ఖరీదు చేయడం లేదని దీంతో వ్యాపారంలో నష్టం వస్తుందని చిన్న వ్యాపారస్తులను దారిలోకి తెచ్చుకునేందుకు అధికారులతో దాడులు చేయించడంతో కిరాణం అసోసియేషన్లు వర్గాలుగా చీలిపోయారు. హోల్‌సేల్ రిటేల్ చిన్న, పెద్ద మధ్య కిరాణం యజమానులు వస్తువులను లేబుల్స్ లేకుండా క్వాంటిటీ నాణ్యత తక్కువ ఉన్న కిరాణ నిత్యావసర వస్తువులను పక్క రాష్ట్రం నుండి వేబిల్స్, తక్ పట్టిలు లేకుండా బుక్క చిట్టిలపై బిల్లువేసి సరుకులను తెప్పించుకుంటూరు. ఇదే పద్దతిని పట్టణంలో చిన్న కిరాణం దుకాణాల యజమానులు పక్క రాష్ట్రం నుండి నిత్యావసర సరుకులు తక్కువ ధరకు నేరుగా దుకాణాలను క్రెడిట్ పద్దతిలో సరఫరా జరుగుతోంది. దీంతో హోల్‌సేల్, రిటైల్ నిత్యావసర సరుకుల వ్యాపారం నిర్వహించే పెద్ద షాపుల యజమానులకు గిరాకీ తగ్గిపోవడంతో పెద్ద వ్యాపారస్తులు దిగాలు పడ్డారు. పెట్టిన పెట్టుబడులకు పనిచేసే జీతగాళ్లకు దుకాణాల రెంటు రోజువారి ఖర్చుల ఆదాయానికి గండిపడింది. వీరిమధ్య పోటీవల్ల పట్టణ ప్రజలకు నిత్యావసర సరుకులు తక్కువ ధరలకు లభించడంతో ప్రజలు సంతోషపడుతున్నారు. పట్టణంలో హోల్‌సేల్ బడా వ్యాపారులు పండగ కోసమని గోదాముల్లో క్వింటాళ్ల కొద్దిగా బెల్లం నిల్వలు ఉన్నా కన్నెత్తి చూడని పోలీసులు చిన్న వ్యాపారస్తుల దగ్గర బెల్లం ఉందని ప్రతాపం చూపడం సరుకులను పట్టుకెళ్లడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య..

**పాన్‌గల్,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కేతేపల్లి గ్రామానికి చెందిన కుర్వ మౌలాలి (46) తన వ్యవసాయ పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపారు తెలిపిన వివరాల మేరకు మృతుడు గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు దీంతో మనస్థాపానికి గురై మంగళవారం రాత్రి తన వ్యవసాయ పనులు మందు తాగి ఆత్మ చేస్తున్నట్లు తెలిపారు.మృతునికి ఇద్దరు భార్యలు ఒక కూతురు ఒక కుమారుడు ఉన్నారు మృతుని చిన్న భార్య అలివేలు ఇచ్చిన ఫిర్యాతు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఇంద్రసేనారెడ్డి ప్రమాణోత్సవానికి హాజరైన బీజేపీ నేతలు..!!

**భూత్పూర్,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** త్రిపుర రాష్ట్ర గవర్నర్‌గా ఇంద్రసేనారెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి బీజేపి నేతలు నాగూరావు నామాజీ, సుదర్శన్‌రెడ్డి,పద్మ జారెడ్డి,యాదగి రిరెడ్డి, కృష్ణవర్ధన్‌రెడ్డిలు ఆగర్తలకు వెళ్లారు.ఇటీవల కేంద్రం బీజేపీ సీనియర్ నేత ఇంద్రసేనారెడ్డిని త్రిపుర రాష్ట్ర గవర్నర్‌గా నియమించిన విషయం విధితమే.



## నేడు మండలంలో పర్యటించనున్న ఎమ్మెల్యే

**కోయిల్‌కొండ,అక్టోబరు 25 ప్రభాతవార్త :** నారాయ ణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి నేడు మండలంలోని మణికొండ, పెరికివీడు, కేశవాపూర్, చందాపూర్, అయ్యవారిపల్లి, అంకిళ్ల తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బి.కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని పార్టీ ప్రతినిధులు, ప్రజాప్రతి నిధులు, సర్పంచ్‌లు,ఎంపిటిసిలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## బాధిత కుటుంబానికి పరామర్శ

**పాన్‌గల్,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** మండల పరిధిలోని శాఖాపూర్ గ్రామానికి చెందిన పుట్టపాగ చిన్న రాములు (45) హైదరాబాద్లోని మీర్పేటలో డ్రైవర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు ఇటీవల నాలుగు రోజుల క్రితం ప్రమాదానికి మృతి చెందాడు సమాచారం తెలుసుకున్న సర్పంచ్ మౌలిక వారి స్వగృహానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడవద్దని కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఇద్దరు పిల్లల భవిష్యత్తు వారి చదువుల విషయం ఎమ్మెల్యేతో చర్చిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లలిత బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తిరుపతయ్య బీఆర్ఎస్ నాయకులు తిరుపతి యాదవ్ చంద్రయ్య కృష్ణయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# దేవరకద్రలో ఘనంగా దుర్గామాత గ్రామోత్సవం...

**- అశ్వవాహనంపై అమ్మవారి ఊరేగింపు**

**- ముగిసిన దేవిశరన్నవరాత్రి వేడుకలు**

**దేవరకద్ర,అక్టోబరు 25 ప్రభాతవార్త:** దేవరకద్రలో వాసవిమాత అలయంలో దేవిశరన్నవరాత్రి వేడుకలలో భాగంగా మంగళవారం రాత్రి దుర్గామాత గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.దేవి శరన్నవరాత్రి వేడుకల ముగింపు రోజు ఈ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శోభాయమానంగా అలంకరించిన అశ్వవాహనం పై అమ్మవారిని పట్టణ పురవీధులగుండా పెద్ద ఎత్తున ఊరేగించారు.ఈ సందర్భంగా దుర్గామాత అమ్మవారు అలంకరణలో భక్తకోటికి దర్శనమిచ్చారు. అటపాటలతో అమ్మవారి ఊరేగింపును భక్తిశ్రద్దలతో నిర్వహించారు. అలాగే అమ్మవారికి ప్రత్యేక అభిషేకం తదితర పూజా కార్యక్రమాలను పూజారి హరిశంకర్‌శర్మ అధ్వర్యంలో నిర్వహించారు.దీంతో వాసవిమాత అలయంలో దేవిశరన్నవరాత్రి వేడుకలు ముగిసాయి.ఈ కార్యక్రమంలో దేవస్థానం దేవస్థానం చైర్మెన్ కల్వకన్నయ్యశెట్టి, గుద్దేటి మంజుల రాణి,హరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అలాగే దేవరకద్రలోని పోచమ్మగుడి వద్ద ప్రతిష్ఠించిన దుర్గామాత అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని కన్నుల పండువలా నిర్వహించారు.ఈ సందర్భంగా దుర్గామాత అమ్మవారు అలంకణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



దేవరకద్రలో దుర్గామాత గ్రామోత్సవం

**లక్ష్మీపల్లిలో..** దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలోని శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో దేవిశరన్నవరాత్రి వేడుకల మంగళవారం రాత్రి ముగిసాయి.ఈ సందర్భంగా దుర్గామాత అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దుర్గామాత అమ్మవారు అలంకణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు మొసలి ప్రతాప్‌రెడ్డి,పుష్పలత దంపతులతో పాటు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.కౌకుంట్లలో దుర్గామాత ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.మఠం సురేశ్‌స్వామి అధ్వర్యంలో అమ్మవారికి పలు పూజలు నిర్వహించారు.అలాగే కుంకుమార్చన పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



వాసవిమాత అలయంలో దుర్గామాతకు పూజలు చేస్తున్న భక్తులు

# ప్రజల అకాంక్షలను నేరవేర్చేది కాంగ్రెస్ పార్టీ....

**- కొనసాగుతున్న ప్రజా చైతన్యయాత్ర**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 26 ప్రభాతవార్త:** ప్రజల అకాంక్షలను నేరవేర్చేది, ప్రజల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేది కాంగ్రెస్ పార్టీయేనని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. తిమ్మాజీపేట మండలం లక్ష్మణ్ నాయక్‌తాండ, లొట్లొనితాండ, ఎర్రబిక్య తాండ, తువబండతాండ, బాజీపూర్ గ్రామాల్లో బుధవారం రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా చైతన్యయాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా చైతన్యయాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుంది. ప్రజా చైతన్యయాత్రలో భాగంగా గ్రామాలతో పాటు తండాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గడప గడప ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం దిశగా అడుగులు వేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు నచ్చకనే ఇతర పార్టీల నుంచి వలసలు జోరుగా పెరిగాయని తెలిపారు. లొట్లొనితాండ గ్రామ ఉప సర్పంచ్ గోపినాయక్, లచ్చు, బద్దునాయక్‌లతో పాటు తండా వాసులు, తువబండతండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో తెల్కపల్లి జెడ్పీటీసీ సుమిత్ర, వైస్ ఎంపీపీ నిర్మల, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజా చైతన్యయాత్రలో మాట్లాడుతున్న కూచకుళ్ల రాజేష్‌రెడ్డి



6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తున్న దృశ్యం

# దళితులకు న్యాయం చేయాలి..

**గండీడ్,అక్టోబరు 25 ప్రభాతవార్త :** సల్కర్‌పేట గ్రామం వరాహగిరి శివారులో 79 సర్వే నంబర్లు ఆరు దళిత కుటుంబాలు మూడు తరాల నుంచి సాగులో ఉన్నారు. ఈ 79 సర్వే నంబర్‌లో తొమ్మిది ఎకరాల భూమి ఉంది. ఇందులో ఈ సంవత్సరం మూడెకరాలలో కందిచేను, ఒక ఎకరంలో పెబ్బర్ చేను ఉంది. ఈ భూమిని ఈ నెల 19వ తేదీన అదే గ్రామానికి చెందిన గిరిమోని కర్ణ శ్రీనివాసులు, కృష్ణ, ఎల్లప్ప,ఊసన్న దాదాపు 100 మంది ఐదు ట్రాక్టర్లు, ఒక జెసిబితో వచ్చి దళితుల పంట పొలాలను మొత్తం ధ్వంసం చేసి ఒక ఇంటిని తగులబెట్టారు. దళితుల పంట పొలాలను దౌర్జన్యంగా ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని దళితులకు న్యాయం చేయాలని కెవిపిఎస్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం. కుర్మయ్య, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బోరు కృష్ణయ్యలు మాట్లాడుతూ దళితుల పంట పొలాలను ధ్వంసం చేసి వారంరోజులు కావస్తుందని ఇంతవరకు నిందితులను ఎందుకు అరెస్టు చేయలేదని, తహసిల్దార్, ఆర్డీఓ ఆ గ్రామాన్ని సందర్శించకపోవడం శోచనీయమన్నారు. తహసిల్దార్,ఆర్డీఓ గ్రామాన్ని సందర్శించి దళితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మూడు తరాల నుంచి సాగు చేసుకుంటున్న దళితుల భూములను ధ్వంసం చేస్తే అధికారులు పట్టించుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. అధికారులు వెంటనే సల్కర్‌పేట గ్రామాన్ని సందర్శించి పంట నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలని దళితులపై దాడులు, హత్యలకు ప్రయత్నం చేశారు. కావున హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షుడు మహేందర్, మాలె రమేష్, రైతులు చిట్యాల మనయ్య, ముష్టి బందయ్య, పకీరయ్య, జె. వెంకటయ్య, చిట్యాల బసయ్య, ఏపూరి సీనయ్య, మాలె బసయ్య, బాలకృష్ణయ్య, మేకల వెంకటయ్య, దానయ్య తదితరులు పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న కెవిపిఎస్ నాయకులు

# మక్తల్ నియోజకవర్గం నుండి ఏనుగును ప్రగతి భవన్‌కు పంపిద్దాం..

**బహుజన తెలంగాణ రాజ్యాన్ని సాధించుకుందాం: బిఎస్పీ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు ముదిరాజ్**

**మక్తల్, అక్టోబరు 25 ప్రభాతవార్త :** బహుజన సమాజ్ పార్టీ మక్తల్ నియోజకవర్గం ఆధ్వర్యంలో అసెంబ్లీ స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి నారాయణపేట జిల్లా అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు ముదిరాజ్ ముఖ్య అతథులుగా పాల్గొని రాబోయే ఎన్నికల్లో బీఎస్పీ గెలుపే లక్ష్యంగా రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వాకిటి ఆంజనేయులు ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నవంబరు 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కుటుంబ పాలన అంతం చేయబోతున్నారని ప్రజాస్వామిక అందరి బహుజన తెలంగాణకు శ్రీకారం చుట్టబోతున్నారని కెసిఆర్ మీద ప్రజలకు విశ్వాసం లేదని బూటకపు హామీలు ఎన్ని చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. ఒకవైపు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమి లేదని, ప్రస్తుతం పాలిస్తున్న బిజెపి ఏం చేస్తుందని గుర్తు చేశారు. కావున ఈ సారి బహుజన రాజ్యాన్ని కోరుకుంటున్నారని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ బహుజన రాజ్యాధికార యాత్ర ద్వారా 41,648 కి.మీ. 3886 గ్రామాలు తిరిగి ప్రజల కష్టాలు కన్నీళ్లను చూసే అణగారిన వర్గాల పేద ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసిన నాయకుడని తెలిపారు. కావున ఈసారి బహుజన సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటువేసి మన మక్తల్ అసెంబ్లీ నుండి ఏనుగును ప్రగతి భవన్‌కు పంపించి డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిందిగా ప్రజలు ఆశీర్వదించాలని తెలియజేశారు. కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా ఇంఛార్జి అర్జున్‌రాజ్, జిల్లా మైనార్టీ కన్వీనర్ మహ్మద్ అమీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జుట్ల నరెందర్, మక్తల్ నియోజకవర్గ ఇంఛార్జి పాలెం వెంకటయ్య, నియోజకవర్గ అధ్యక్షులు కందుకూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గువ్వల తిరుపతి, ప్రధాన కార్యదర్శి కె.వి. నరసింహ, మక్తల్ మండల అధ్యక్షుడు పరశురాం, మాగనూరు మండల ఉపాధ్యక్షుడు హాజిబాబా, మక్తల్ మండల మైనార్టీ కన్వీనర్ జానీబాబా, ఉట్కూర్ మండల నాయకులు గౌతమ్ భీమేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఎస్పీ నాయకులు

# మన్యంకొండలో ఘనంగా విజయదశమి వేడుకలు..

**దేవరకద్ర అక్టోబరు 25 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవార ం రాత్రి విజయదశమి(దసరా) పర్వదిన వేడుకలు అంగరంగా వైభవంగా జరిగాయి. ప్రతి ఏడాది దేవస్థానంలో ఒక రోజు ఆలస్యంగా విజయదశమి వేడుకలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.అందులో భాగంగానే ఈ ఏడాది కూడ దేవస్థానంలో విజయదశమి పర్వదిన వేడుకలను సాంప్రదాయరీలో నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానం ముందున్న దక్షణ కట్ట వద్ద పురోహితులు శమిపూజను నిర్వహించారు. పురోహితుల వేధ మంత్రాల వద్ద ఈ పవిత్ర కార్యక్రమాన్ని దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజుల అధ్వర్యంలో భక్తి శ్రద్దలతో నిర్వహిం చారు.అందరూ నూతన వస్త్రాలు ధరించి సన్నాయి వాయిధ్యాల మద్య దేవస్థానం నుండి దక్షిణకట్ట వరకు ఊరేగింపుగా వెళ్ళి శమిపూజను నిర్వహించారు. అనంతరం బంగారం(జమ్మీ ఆకులను)ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు రాజేశ్,నరసింహ్మయ్య,పర్యవేక్షకుడు నిత్యానందచారి,దేవస్థానం సిబ్బంది,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



మన్యంకొండలో జమ్మికొమ్మలకు పూజలు చేస్తున్న పురోహితులు,భక్తులు



హరతి తీసుకొంటున్న చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ ధరలు

**దేవరకద్ర,అక్టోబరు 25 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌యార్డుకు బుధవారం రైతులు 12 కింటాళ్ల ఆముదాలను విక్రయానికి తీసుకవచ్చారు.కింటాల్ ఆముదాలకు అత్యధికంగా రూ.5409 ధర పలికింది.అలాగే అతితక్కువగా రూ.5259 ధర పలికింది.అలాగే 185 కింటాళ్ల హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.కింటాల్ ధాన్యానికి అత్యధికంగా రూ. 1979 ధర పలికింది.అలాగే అలితక్కువగా రూ.1943 ధర పలికింది. 8 కింటాళ్ల సోన ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2200 ధర పలికింది.అతితక్కువగా కూడ అంతే ధర పలికింది.21 కింటాళ్ల ఉల్లిని రైతులు విక్రయానికి రైతులు తీసుకవచ్చారు.కింటాల్ ఉల్లికి అత్యధికంగా రూ.4500ధర పలికింది.అతితక్కువగా రూ. 4050 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు..

**గండీడ్,అక్టోబరు25 ప్రభాతవార్త:** గండీడ్ మండలం రంగారెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో భాగంగా డా. రామ్మోహన్‌రెడ్డి గెలుపు కొరకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ స్కీమ్‌లను ఇంటింటి ప్రచారంలో తెలిపారు.కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ఎ. జితెందర్‌రెడ్డి, టిఆర్ఆర్ యువసేన అధ్యక్షుడు రవిందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశవులు మెతుకు రాంరెడ్డి, అబ్దుల్లా, కృష్ణ, మల్లేష్,సురేష్, నగప్ప, బాలప్ప, బుగ్గయ్య, పడమటి బగ్గాయ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా కేసీ గుప్త వర్ధంతి వేడుకలు....

**కల్వకుర్తి,అక్టోబర్25 ప్రభాతవార్త:**వాసవీక్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రసేన గుప్త వర్ధంతి వేడుక లను కల్వకుర్తి పట్టణంలోని వాసవీక్లబ్ భవన్‌లో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రసేనగుప్త వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాసవీక్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవలను ఆయన గుర్తు చేశారు. కేసీ గుప్త వాసవీక్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవలను విస్తృత పరిచి ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ ప్రెసిడెంట్ చిదిరే శ్రీనివాసులు, జిల్లా అధికారులు గుగ్గిల్ల శంకర్, దాచేపల్లి మనోహర్, వాసవీక్లబ్ ప్రధాన కార్యదర్శి కల్వ ఆంజనేయులు, కోశాధికారి దుగ్గి అశోక్, ఉపాధ్యక్షులు కొండూర్ కృష్ణయ్య తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన పాతపాలెం మాజీ సర్పంచ్



**గద్వాల ప్రతినిధి,అక్టోబరు 25 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గం కెటిదొడ్డి మండల పరిధి లోని పాతపాలెం మాజీ సర్పంచ్ న బి, వీరేష్, శ్రీని వాస్, శ్యామ్‌సుం దర్‌రెడ్డి, శ్రీనివాస్, విశ్వనాథ, జంగుల్‌సాబ్ తది తరులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి స రిత సమక్షంలో భారీ గా కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, పాతపా లెం శ్రీనివాస్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్, అల్వాల రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరికలు



**అడ్డాకుల,అక్టోబరు25 ప్రభాతవార్త :** అడ్డాకుల మండలం రాచాల గ్రామం అనుసంధానమైన నాగాయపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణరావు ఆధ్వర్యంలో వివిద పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు 45 మంది స్థానిక సర్పంచ్ తిరుపతయ్య కండువాకప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి సునిత్‌కుమార్, పాశం వెంకటయ్య, గౌని వెంకటరెడ్డి, గోపిరాములు, గోపి రమేష్, మన్యం, రవిగౌడ్, కిష్టారెడ్డి, రఘుసాగర్, బోయపల్లి రాజు, అనిల్‌సాగర్, కంట్రోల్ శ్రీనివాసులు, గోపి సాయిలు, గోపితేజ, కొత్త నాగరాజు, దండు శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రావుల పార్టీని వీడిన.. కార్యకర్తలు
## టిడిపిలోనే కొనసాగుతాం : టిడిపి నేతలు

**వనపర్తి క్రైం,అక్టోబర్ 25,ప్రభాత వార్త :** టిడిపి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర రెడ్డి టిడిపినీ వీడి బీఆర్ఎస్ లో చేరిన కార్యకర్తలు ఎవరు పార్టీ మారడం లేదని టిడిపిలో నే కొనసాగుతామని కార్యకర్తలు బుధ వారం మీడియా సమావేశంలో తెలిపా రు.పెద్దమందడి,అడ్డాకుల,ఖిల్లా ఘన పూర్ మండలాల టీడీపీ నాయకులు పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలోనే ఉం టూ,అంకితభావంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు.టిడిపి జాతీయఅధ్యక్షుడు



నారాచంద్రబాబు నాయుడు జైల్లో ఉన్నసమయంలో రావులపార్టీ మారడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు.రావుల పార్టీ మారే సమయంలో కార్యకర్తలతో చర్చించకుండా సొంత ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌లో చేరారని ఆరోపించారు.నాయకులు పార్టీ మారిన కార్యకర్తలు అధినేతకు అండగా పార్టీకి మద్దతుగా ఉంటామని తెలిపారు.పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు నడుచుకుంటామని టిడిపి లోనే కొనసాగుతామన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండల అధ్యక్షుడు ఆర్ శ్రీనివాస రెడ్డి, మండల టిడిపి సీనియర్ నాయకులు ఉపాధ్యక్షుడు ఉషనయ్య,సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి,అడ్డాకల్ మండలం ఉపసర్పంచ్ యాదయ్య,శ్రీనివాసులు,బలిదుపల్లి కార్ణకర్ రెడ్డి,కన్మనూరు వెంకటస్వామి,బాలరాజు,కురుమూర్తి యాదవ్,మొగులయ్య,వనపర్తి జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు శ్రీనివాసులు,టిడిపి రాజారెడ్డి,కన్మనూరు పెంటన్న,వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## ఆధారాలు లేని నగదు సీజ్ ..

**వీపనగండ్ల,అక్టోబర్ 26,ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల కేంద్రంలోని సంగినేనిపల్లి గ్రామ శివారు దగ్గర బుధవారం ఎన్నికల విధులలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ఏ.రవి ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా సంగినేనిపల్లి గ్రామం నుండి వీపనగండ్ల గ్రామం వైపు వెళ్తున్న ఏపీ 29 ఆర్ 7719 నంబర్ పై రిజిస్ట్రేషన్ గల టాటా ఇండికా కారును తనిఖీ చేయడం జరిగిందని తెలియజేశారు.ఈ కారును తనిఖీ చేయగా అందులో ప్రయాణిస్తున్న వీపనగండ్ల గ్రామానికి చెందిన ఆర్లే



కురుమయ్య తండ్రి గంగయ్య వయస్సు 30 సం,అతని దగ్గర 96 వేల రూపాయలు లభించాయని తెలియజేశారు.రూ.96000 గురించి ఎలాంటి ఆధారాలు చూపించలేదని అందుకే ఆ డబ్బులను ఇద్దరూ పంచుల సమక్షంలో సీజ్ చేయడం జరిగిందని తెలియజేశారు.ఎన్నికల నియమ నిబంధనలు ఉల్లంఘించినందుకు కేసు నమోదు చేశామని తెలియజేశారు.త తనిఖీ నిర్వహణ కార్యక్రమంలో ఎఫ్.ఎస్.టి. ఏ.రవి (అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్).స్థానిక మండల ఎస్సై రవి ప్రకాష్,అశోక్ కుమార్,వెంకటేశ్వర్లు,మాసూం తదితర పోలీసు బృందం పాల్గొనడం జరిగింది.

## మద్దిగట్లలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం..

**భూత్పూర్,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం మద్దిగట్లలో మండల పరిషత్ అధ్యక్షుడు కదిరే శేఖర్‌రెడ్డి,భూత్పూర్ మున్సిపల్ చైర్మన్,పార్టీ మండల అధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌లు బుధవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి పార్టీ విజయానికి పాటుపడాలని కోరారు.దేవరకద్ర ఎమ్మెల్యేగా మూడోసారి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని గెలిపించి హాట్రిక్ సాధించేలా కృషిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో



మాజీ అధ్యక్షుడు సత్తూర్ నారాయణగౌడ్,మండల రైతు బంధు అధ్యక్షుడు మొల్గర నర్సింహులుగౌడ్,సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ నాయకుడు సత్తూర్ అశోక్‌గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ రాంరెడ్డి,ఉపసర్పంచి పిట్టల శేఖర్, మాజీ సర్పంచి శివతో పాటు పార్టీ నాయకులు చెన్నయ్య,ఓంకార్‌రెడ్డి, సుందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి,కొండన్న,కుమ్మరి అంజనేయులు,చెన్నయ్య,రమేష్,బాలస్వామి, శ్రీనివాస్‌రెడ్డి,ధను,సాకలి శ్రీనివాస్,నాగయ్య,లక్ష్మయ్య ఇతర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన్యంకొండ స్వామిని దర్శించుకొన్న డీఐజి చౌహాన్

**దేవరకద్ర,అక్టోబరు 25 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామిని బుధవారం జోగులాంబ జోన్ పోలీస్‌శాఖ డీఐజి ఎల్ఎస్ చౌహాన్ కుటుంబసమేతంగా వచ్చి దర్శించుకొన్నారు.ఈ సందర్భంగా దేవాలయాలనికి వచ్చిన జోగులాంబ డీఐజి చౌహాన్‌కు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం దేవాలయంలో స్వామివారిని ఆయన దర్శించుకొన్నారు. అలాగే దేవాలయం అనుబంద దేవాలయమైన శివాలయంలో కూడ ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ



సందర్భంగా దేవస్థానం చరిత్రను ఆయనకు దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్ వివరించారు.జోగులాంబ డీఐజి చౌహాన్ కుటుంబసభ్యులను స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించారు.వారిపై అక్షింతలు చల్లి ఆశిర్వచనం పలికారు.తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త,చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి
## రాఘవేందర్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి

**కల్వకుర్తి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని ఆమనగల్లులో వారి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికలపై రాఘవేందర్‌రెడ్డితో కసిరెడ్డి నారాయణరెడ్డి కలిసి చర్చించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేస్తానని సుంకిరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి మిత్ర మండలి అధ్యక్షులు ఆసిఫ్‌అలీ, కల్వకుర్తి ఆమనగల్లు



మండలాల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పవన్‌కుమార్‌రెడ్డి, మండ్లి రాములు, గౌరిపల్లి సర్పంచ్ అనురాధ, నరేందర్‌గౌడ్, ఆర్.పంతులనాయక్, మాజీ సర్పం చ్‌లు రాంనుంతల శ్రీరాములు, చెర్కూర్ రాంచంద్రయ్య, పౌండేషన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మేరీ మట్టి-మేరీ దేశ్ కార్యక్రమం...

**కల్వకుర్తిరూరల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** భారత ప్రభుత్వం యువజన శాఖ ఆధ్వర్యంలో నెహ్రు యువ కేంద్రం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మేరీ మట్టి-మేరాదేశ్ కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి, వెల్దండ, వంగూరు, చారకొండ మండల కేంద్రాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో సంబంధిత అధికారుల ద్వారా సేకరించిన మట్టి కళాశాలను అధికారులకు చేతుల




మీదుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో నెహ్రు యువజన కేంద్రం ఉమ్మడి జిల్లా అధికారి కోటానాయక్, ఎంపీడీఓ కార్యాలయాల సిబ్బంది, అధికారులు, వాలంటీర్లు శివకుమార్, ఆరీఫుద్దిన్ తదితరులు ఉన్నారు.

# అశ్వ వాహనంపై అమ్మవారి ఊరేగింపు..!

- **అమ్మవారి లడ్డు వేలం రూ.1,56లక్షలకు**
- **ముగిసిన శరన్నవరాత్రోత్సవాలు...**
- **అమ్మవారి శోభయాత్రలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కల్వకుర్తి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ కన్యాకపరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రోత్స వాలను పురస్కరించుకొని బుధవారం అమ్మవారిని పుష్పాలంకరణలో చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఉదయం సుప్రభాత సేవ నిర్వహించి నిత్య పూజలు నిర్వహించారు. 9 రోజుల పాటు అమ్మవారికి నిత్య పూజలు నిర్వహించి శరన్నవరాత్రోత్స వాల కార్యక్రమాలను అంగరంగా వైభవోపేతంగా గావించారు. దేవీ శరన్నవరాత్రోత్స వాల్లో భాగంగా అమ్మవారిని అశ్వ వాహనంపై పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం వద్ద అశ్వవాహనంలో పుష్పాలంకరణలో ఉన్న వాసవీమాత విగ్రహాన్ని ఉంచి ఆలయ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రాజేశ్వరి, జూలూరి రమేష్‌బాబు, రోహిత్, జూలూరి అరుణ, జూలూరి రఘు, రేష్మా, రోహిణిలు, జూలూరి సింధు రాకేష్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు మహిళలు అమ్మవారికి మంగళి హారతితో ఘన స్వాగతం పలికారు. మహిళలు, యువతులు దాండియా, కోలాటాలతో ఊరేగింపు కన్నుల పండువగా కొనసాగింది. సింహాద్రి అగ్రో మరియు శ్రీ లక్ష్మి రైస్ ఇండస్ట్రీస్‌లో అవబృద స్నానం, పూజలు, శ్రీ వాసవీమాత అమ్మవారి ఉద్వాపన కార్యక్రమాలు నిర్వహించి అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అమ్మవారి ముందు కుంభం పోయుట, భక్తులచే ఖడ్గములు వేయించుట కార్యక్రమాన్ని ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగా వైభవంగా నిర్వహించారు. 9 రోజుల పాటు విశేషంగా నిత్య పూజలందుకున్న అమ్మవారి లడ్డును వీరమల్ల చంద్రయ్య రూ.1,56 లక్షలకు దక్కించుకున్నారు. 9 రోజుల పాటు అమ్మవారికి ధరించిన చీరలను వేలం పాట నిర్వహించడంతో పలువురు అమ్మవారి చీరలను వేలంలో దక్కించుకున్నారు. వేలం పాట ద్వారా ఆలయానికి రూ.10లక్షల ఆదాయం సమకూరినట్లు చైర్మన్ రమేష్‌బాబు తెలిపారు. వేలం లడ్డు, అమ్మవారి చీరలను దక్కించుకున్న వారిని ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. శోభయాత్రలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలుపాల్గొని ప్రత్యేక పూజలు గావించారు. వాసవీమాత అమ్మవారిని నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బ్బాంగి ఆనంద్‌కుమార్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాచిపెద్ది అశోక్‌కుమార్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, కోశాధికారి శివ్వ జగదీశ్వర్, అదనపు కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కొండూర్ గోవర్ధన్,మిల్లర్లు సభ్యులు మండల, పట్టణ అర్యవైశ్య సంఘం, అవోపా మరియు ఆర్యవైశ్య, యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, వాసవీక్లబ్ మరియు వాసవి వనితాక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



శోభయాత్రలో కసిరెడ్డి నారాయణరెడ్డి, బాలాజీసింగ్



అమ్మవారిని నిమజ్జనానికి తరలిస్తున్న దృశ్యం





శోభయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

# సోమనాద్రి ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి
# పోతురాజు సోమనాద్రికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

**కొండేరులో మాజీ ఎమ్మెల్యే సంపత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన యువనాయకుడు పోతురాజు సోమనాద్రి**

**ఇటిక్యాల,అక్టోబరు 25 ప్రభాతవార్త :** ప్రజలకు సేవ చేసేందుకు గ్రామాభివృద్ధి కోసం యువ నాయకుడు విద్యావేత్త పోతురాజు సోమనాద్రి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి అన్ని వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ గ్రామ ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలకు వివరించారు. గురువారం మండల పరిధిలోని కొండేరు గ్రామానికి చెందిన పోతురాజు సోమనాద్రి విదేశాలలో స్థిరపడిన ఆయన గ్రామాభివృద్ధి కోసం ప్రజలకు మరింత సేవ చేసేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరుతుండగా కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ కొండూరు గ్రామానికి చేరుకోగా స్టేజీనుండి వందలాది మంది కార్యకర్తలు మహిళలతో వారికి పోతురాజు సోమనాద్రి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్టేజీ నుండి ఓపెన్ టాప్ జీపులో భారీ ర్యాలీతో డప్పు వాయిద్యాలమధ్య గ్రామ సెంట్రల్ దగ్గరకు చేరుకుని అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతరం సోమనాథ్ నివాసంలో ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సమక్షంలో గ్రామానికి చెందిన యువ నాయుడు విద్యావేత్త, సోమనాద్రి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా వేసి పార్టీలోకి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ఆహ్వానించారు. వీరితోపాటు దాదాపు 300ల మంది కార్యకర్తలు మహిళా కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీలో చేరగావారికి కండువాలు వేసి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన యువ నాయకుడు సోమనాద్రి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకు తాను రాజకీయాల్లోకి వస్తున్నానని తనను గ్రామ ప్రజలు ఆదరించాలని ప్రత్యక్ష రాజకీయాల్లో గెలిపిస్తే గ్రామాభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తానని ప్రజాసేవ కోసమే తన జీవితమన్నారు. టికెట్ మండలంలో గ్రామంలో ఎన్నో సహాయ కార్యక్రమాలు చేసినట్లు ఇకనుండి కూడా మరిన్ని సహాయ సహకారాలు చేసేందుకు ముందుంటానని గ్రామ ప్రజలు రాజకీయాలకు అతీతంగా తనను ఆదరించాలని గ్రామ ప్రజలను కోరారు. పార్టీలో చేరిన వారిలో పోతురాజు సవరన్న, మాజీ ఉపసర్పంచ్‌లు లక్ష్మన్న నారాయణ, వార్డు మెంబర్‌లు రాజు, ఎల్లప్ప, నాయకులు పెద్ద భీమన్న, విశ్వనాథ్, మద్దిలేటి, సిరాజ్‌మియా, మంద బీసన్న, మంద దేవన్న, విద్యా కమిటి చైర్మన్లు జాకీర్, తిమ్మప్పగౌడ్, మంద లక్ష్మన్న, పెద్ద మద్దిలేటి, మహిళలు అదేవిధంగా జింకలపల్లి గ్రామం నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.



సంపత్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పోతురాజు సోమనాద్రి

**బిఆర్ఎస్, బిజెపి నైనై కాంగ్రెస్‌కు సై అంటూ**

# సరితమ్మకు స్వాగతం పలికిన నెట్టెంపాడు..!

**పల్లె పల్లె కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో సరితమ్మ**

**ధరూర్,అక్టోబరు25 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నెట్టెంపాడు, నాగర్‌దొడ్డి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరితమ్మ పల్లె పల్లె ప్రచార కార్యక్రమంలో భాగంగా అభ్యర్థి సరితమ్మ, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ బండ్ల లక్ష్మీదేవితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ రాకతో గ్రామ మహిళలు, ప్రజలు బిఆర్ఎస్,బిజెపి పార్టీలకు నైనై బహుజన బిడ్డ సరితమ్మకు సై అంటూ స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలో బిఆర్ఎస్, బిజెపి నాయకులు ఇద్దరు ఒక్కటే ఈ కుటుంబాలు అభివృద్ధి చెందాయి. గ్రామాలు అభివృద్ధి చేయలేదని, గద్వాల మార్పు కోసమై బహుజన బిడ్డగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని సరితమ్మ కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి చేతులు రాని ఒకే కుటుంబ నాయకుల పరిపాలనతోనే గ్రామాల అభివృద్ధి చెందలేదని, రోడ్లు,పాఠశాల, మౌలిక సదుపాయాలు లేక గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చినవెంటనే మీసమస్యలను పరిష్కరి స్తానని సరితమ్మ హామీ ఇచ్చారు.కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యం ప్రతీ ఇంటా సౌభాగ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని సరితమ్మ అన్నారు.వృద్ధులకు,వితంతువులకు,వికలాంగులకు, చేనేత,కల్లుగీత కార్మికులకు చేయూతగా 4వేల రూపాయలు, రైతులకు ఒకేసారి 2 లక్షల రుణాఫీ, ఇందిరమ్మ ఇంటికి 5 లక్షలు, రైతుబంధు క్రింద ఏటా ఎకరానికి 15 వేలు, కౌలు రైతులకు 12 వేల రూపాయలు,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తామన్నారు. బడుగు, బలహీన వర్గాల మీ బిడ్డగా మీ ముందుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ బండ్ల లక్ష్మిదేవి, చంద్రశేఖర్‌రెడ్డి, గంజిపేట శంకరన్న, నల్లారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, జాకీర్, గార్లపాడు మల్లేష్, నెట్టెంపాడు గ్రామ నాయకులు, మాజీ సర్పంచ్ కతలప్ప,ములగిరి వెంకటన్న, మాజీ సర్పంచ్ మోరి గోవింద్, గోపాల్, సమేల్, భాస్కర్, రామకృష్ణ, సాయిల్, నాగర్‌దొడ్డి నాయకులు రాధాకృష్ణ, ఆశన్న,ఉప్పరి గోపాల్ ఉన్నారు.





సరితమ్మకు ఘనంగా స్వాగతం పలుకుతున్న దృశ్యం

# చంద్రగ్రహణం కారణంగా మన్యంకొండలో దర్శనాలు నిలిపివేత..

**-28న సాయంత్రం 4గంటలనుండి భక్తుల ధర్శనాలు నిలిపివేత -29న మళ్ళీ ఉదయం 8లకు దర్శనాలు ప్రారంభం**

**-28న ఉదయం 10గంటలకు యధావిధిగా స్వామివారి కళ్యాణం -రాత్రికి నిర్వహించే శేషవాహనసేవ రద్దు**

**దేవరకద్ర,అక్టోబరు 25 ప్రభాతవార్త:** జిల్లాలోని మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఈ నెల 28న సాయంత్రం నుండి భక్తుల దర్శనాలు నిలిపివేయనున్నారు. చంద్రగ్రహణం కారణంగా 16 గంటలపాటు దేవస్థానాన్ని మూసివేసి భక్తుల దర్శనాలను నిలిపివేస్తున్నారు.28న సాయంత్రం 4గంటల నుండి 29న ఉదయం 8గంటల వరకు దేవస్థానంలో భక్తుల దర్శనాలను నిలిపివేస్తున్నారు.అయితే దేవస్థానంలో ప్రతి పౌర్ణమి రోజు నిర్వహించే స్వామి వారి కళ్యాణమహోత్స వాన్ని ఈ నెల 28న ఉదయం 10గంటలకు యధావిధిగా నిర్వహిస్తున్నారు.అదే రోజు రాత్రికి నిర్వహించే శేషవాహన సేవను మాత్రం రద్దు చేశారు.అలాగే దేవస్థానం అనుబంద దేవాలయాలైన శివాలయం,దిగువకొండ వద్దనున్న శ్రీ అలివేలు మంగతాయారు,శ్రీ లక్ష్మీ నరసింహ్మాస్వామి దేవాలయాలలో కూడ ఆ రోజు భక్తుల దర్శనాలను నిలిపివేస్తున్నారు.కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి దేవస్థానానికి సహకరించాలని దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజులు కోరారు.



## సీఎం పర్యటన సభాస్థలిని పరిశీలించిన రావుల..

మొదటి పేజీ తరువాయి భాగం..

కలిసి పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.అదేవిధంగా ప్రజలకు ఏటువంటి ఇబ్బందులు తలేత్తకుండ జాగృత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.సీఎం కేసీఆర్ కు ఘనస్వాగతం పలికి అభివృద్దిని ఆశీర్వదించి అభ్యర్థి నిరంజన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఆయన వెంటమార్కెట్ చైర్మన్ రమేష్ గౌడ్,అరుణ్ ప్రకాష్,నందిమాల్ల,రమేష్,ఎం.డి గౌస్,దస్తగిరి,జమీల్,సయ్యద్,జహంగీర్ కిషోర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కృష్ణా చెక్‌పోస్టు మద్ద తనిఖీలు మద్యం పట్టివేత

**కృష్ణ,అక్టోబరు 25 ప్రభాతవార్త :** రాష్ట్ర సరిహద్దులోని మక్తల్ నియోజకవర్గం కృష్ణా చెక్‌పోస్టు దగ్గర ఉదయం ప్రత్యేకపోలీసు బృందం వాహనాల తనిఖీల సందర్భంగా అక్రమ మద్యాన్ని పట్టుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా బుధవారం కృష్ణ చెక్‌పోస్టు వద్ద ఎక్సైజ్‌శాఖ బృందం ఎస్ఎస్‌బి సాయుధ బలగాలు అనుమానాస్పద వాహనాల తనిఖీలు నిర్వహించగా సుమారు 5 వేల విలువైన 7 నాన్ డ్యూటీ పెయిడ్ గోవా మద్యం (6.75) లీటర్లు స్వాధీనం చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై సతీష్ తెలిపారు. కొంతమంది ఎంజాయ్ కోసం గోవా వెళ్లి తిరిగి వచ్చేప్పుడు నాలుగు బాటిల్ తెచ్చుకున్నా వాటిని పట్టుకున్న వీరు చెక్‌పోస్టు అధికారుల కళ్లు కప్పి తరలిస్తున్న వారిపై దృష్టి పెట్టాలని చెక్‌పోస్టు పరిసరాల్లో నివాసం ఉంటున్న వారు అంటున్నారు. కార్యక్రమంలో సయ్యద్‌భాషా, సురేష్, స్పెషల్ కమాండోలు పాల్గొన్నారు.




## నూతన గృహ భూమిపూజకు హాజరైన అంజనరెడ్డి..

**మాగనూరు,అక్టోబరు 25 ప్రభాతవార్త :** మండలంలోని వడ్వాట్ గ్రామంలోని మహేశ్వరి నారాయణకు చెందిన నూతన ఇంటి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విజెఆర్ ఫౌండేషన్ డైరెక్టర్ అంజనారెడ్డి, వర్కటం జగన్నాథరెడ్డి, తల్లి వర్కటం వైజయంతి మాల, కూతురు వర్కటం దీక్షిత్‌రెడ్డిలు పాల్గొని భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వర్కటం అంజనరెడ్డిని శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రామంలోని పుర వీధుల గుండా గ్రామస్తులతో కలిసి ముచ్చటించారు. కార్యక్రమంలో మణెమ్మ, ఆంజనేయులు, లలితమ్మ, లక్ష్మి, శ్రీధర్, పార్వతమ్మ, అంజమ్మ, యూత్ లక్ష్మికాంత్, రఘు, రాజు, నర్సింలుగౌడ్, వెంకటేష్ బ్యాగరి, నరేష్, రాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అరెస్టు చేసిన చంద్రశేఖర్, బండారి లక్ష్మయ్యను వెంటనే కోర్టులో హాజరు పరచాలి



**మక్తల్,అక్టోబరు 25 ప్రభాతవార్త :** హైదరాబాదులో డి. చంద్రశేఖర్‌ను, బండారి లక్ష్మయ్యలను పోలీసులు అదుపులోకి తీసుకుని స్వయంగా నారాయణపేట రూరల్ ఎస్సై జయప్రకాష్ ఫోన్ నుండి కుటుంబ సభ్యులకు ఫోన్‌చేసి మరికల్ పోలీస్ స్టేషన్‌లో అప్పజెప్తామని చెప్పారు. కాని మరికల్ పోలీస్ స్టేషన్‌తో పాటు నారాయణపేట, మహబూబ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో అడిగినా అదుపులో లేదని చెబుతున్నారు. చట్ట ప్రకారం అదుపులోకి తీసుకున్న 24 గంటల్లో కోర్టులో హాజరు పరచాలనే న్యాయ సూత్రాలను పోలీసులు ఉల్లంఘిస్తున్నారని అన్నారు. అరెస్టయిన చంద్రశేఖర్, బండారి లక్ష్మయ్యలు అనేక దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఇద్దరికి ఏమైనా జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత అని కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పోలీసులు వారిద్దరిని కోర్టులో హాజరు పరచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డి. చంద్రశేఖర్ భార్య స్వరూపారాణి, ప్రజాసంఘాల నాయకులు కృష్ణ, పరంధాములు, వేణుగోపాల్, రాములు, నరసప్ప, డిజి సూర్యచంద్ర పాల్గొన్నారు.

## మీ వెంటే మేముంటాం...

**తన వర్గీయులతో సమావేశం నిర్వహించిన నాగం జనార్ధన్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ అధిష్టానం ఈ నెల 15న ఆయా నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యే అభ్యర్థులుగా బరిలో నిలిచే వారి పేర్లను ఖరారు చేసింది. అందులో భాగంగా నాగర్‌కర్నూల్ నియోజకవర్గం నుంచి బరిలో నిలువాలనుకున్న నాగం జనార్ధన్‌రెడ్డి పేరు కాకుండా ఇటీవల పార్టీలో చేరిన ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి కుమారుడు, డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డికి టికెట్ ఖరారు చేసింది. దీంతో పార్టీ కోసం పనిచేసిన నాగం జనార్ధన్‌రెడ్డికి కాకుండా ఇటీవల పార్టీలో వచ్చిన వారికి టికెట్ ఖరారు చేయడంతో అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. నాగం జనార్ధన్‌రెడ్డికి టికెట్ దక్కకపోవడంతో రాష్ట్రంలో బుజ్జగింపుల కమిటీ జానారెడ్డితో పాటు పలువురు నేతలు నాగం జనార్ధన్‌రెడ్డి స్వగృహానికి చేరుకొని కలిసి బుజ్జగించారు. అదే విధంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రాహుల్‌గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో కూడా సంప్రదింపులు జరిగాయి. అందులో భాగంగానే బుధవారం నాగం జనార్ధన్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన వర్గీయులతో సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. నాగం వర్గీయులందరు మీ వెంటే మేముంటాము, మీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని తేల్చి చెప్పారు. నాగం జనార్ధన్‌రెడ్డి ఇప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డిలతో జరిపిన చర్చలతో ఏకీభవించి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతిస్తారా లేక, తన దారి తాను చూసుకుంటారో వేచి చూడాల్సిందే.?

## కారుజోరు ప్రతిపక్షాలు బేజారు..

**ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన నిమ్మబాయిగడ్డ కాంగ్రెస్ నాయకులు**

**ఈసారి ఎన్నికల్లో లక్ష మెజార్టీతో గెలిపిస్తాం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 25 ప్రభాతవార్త :** గత తొమ్మిదిన్నర ఏళ్లలో జడ్చర్లను అభివృద్ధి పథంలో నడిపించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వెంబడి ఉంటామని, హ్యాట్రిక్ విజయంలో పాలు పంచుకుంటామని నిమ్మబాయిగడ్డ నాయకులు తెలిపారు. బుధవారం జడ్చర్ల మున్సిపాలిటీ నిమ్మబాయిగడ్డకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు సరాఫ్ అలీ, నవీద్, అరిఫ్ సహా (120) మంది కాంగ్రెస్ సభ్యులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నూతనంగా పార్టీలో చేరిన



వారందరికి గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వా నించారు. నియోజకవర్గంలో కారు జోరుమీద ఉందన్నారు. టిఆర్ఎస్ దూకుడుకు ప్రతిపక్షాలు బేజారు అవుతున్నాయని పేర్కొన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర లేదని, కరెంటు కష్టాలతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రానున్న (35) రోజులు చాలా కీలకమని ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు లక్ష మెజార్టీ సాధించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం...

**-ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. ఎన్నికల్లో భాగంగా అచ్చంపేటలో సీఎం కేసీఆర్ బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. వచ్చిన ప్రజలందరికి ముఖ్యమంత్రి ద్వారా ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యాలను భారీ ఎల్ఈడీ స్క్రీన్‌ల ద్వారా బహిరంగ సభలో అందరికి కనిపించే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. బస్సులకు, వి.ఐ.పీలకు వేరు వేరుగా



రూట్ల వారగా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయడం జరిగిందని, దానితో పాటు ఏ రూట్ బస్సు ఎక్కడ పార్కింగ్ చేయాలి, అందుకు సంబంధించిన సైన్ బోర్డులు సైతం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. బందోబస్తు అదే విధంగా మొబైల్ ఎల్.ఈ.డీ తెరలు సైతం ఏర్పాటు చేసి పార్కింగ్ స్థలాల్లో పెట్టడం జరుగుతుందన్నారు. పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు.

## సోనియమ్మ పేరు చెబితే ప్రజలు నమ్మరు...

**నేటి నుంచి పదేళ్ల ప్రజా ప్రస్థాన యాత్ర ప్రారంభం:ఎమ్మెల్యే మర్రి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్రంలో సోనియమ్మ పేరు చెప్పి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని, సోనియమ్మ పేరు చెబితే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, కాంగ్రెస్ ఎన్ని జిమ్మిక్కులు చేసిన కాంగ్రెస్‌కు ఓటువేయరని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు.పదేళ్ల ప్రజా ప్రస్థాన యాత్రతో పదేళ్లలో చేపట్టిన అభివృద్ధిని యాత్ర ద్వారా నాలుగు మండలాల్లో ప్రజలకు వివరించానని, మిగిలిపోయిన నాగర్‌కర్నూల్ మండలంలో గురువారం పుల్జాల నుంచి పాదయాత్ర ప్రారంభిస్తున్నట్లు తెలిపా



రు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలు కావడంతో పదేళ్ల ప్రజా ప్రస్థాన యాత్ర మధ్యలో నిలిపివేశామని,మళ్లీ ఇప్పుడు తిరిగి ప్రారంభిస్తున్నామన్నారు. గతంలో నిర్వహించిన ప్రజా ప్రస్థాన యాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందని, గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఎంతగానో ఆధరిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మెనిఫెస్టో ప్రజల్లోకి వెళ్లిందని, బీఆర్ఎస్ గ్రాఫ్ మరింత పెరిగిందన్నారు. సీఎం కేసీఆర్ హయంలోఅనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేకూరిందని, సీఎం కేసీఆర్ మరోసారి హ్యాట్రిక్ విజయంతో రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకొస్తారన్నారు. నవంబర్ 30న ప్రజలు తమ విలువైన ఓటుతో తీర్పు ఇస్తారన్నారు. నాకు ప్రధాన పోటీ దారుడు నాగం జనార్ధన్‌రెడ్డి అని, తండ్రి ఓ పార్టీ, కొడుకు ఓ పార్టీలో ఉన్నారని, అలాంటి వారికి టికెట్ ఇస్తే నియోజకవర్గంలో గెలువరన్నారు. నియోజకవర్గంలో ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటీ హబ్, పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తనన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్కుల రఘునందన్‌రావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బైకాని శ్రీనివాస్‌యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## పోలీసుల తనిఖీలో నగదు స్వాధీనం:ఎస్సై ఆర్.శేఖర్

**చిన్నచింతకుంట,అక్టోబరు 25 ప్రభాతవార్త :** పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపడుతున్నారు.బుధవారం లాల్‌కోట చౌరస్తాలో పోలీస్ చెక్‌పోస్టు వద్ద పోలీసులు దేగకన్నుతో తనిఖీలు చేపడుతున్నారు. ఈ తనిఖీల్లో రూ.1,02,800 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఆర్.శేఖర్ తెలిపారు.ఎస్సై వివరాలిలా ఉన్నాయి.అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలీసు లు విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. ఎలాంటి రసీదులు లేని నగదును జప్తు చేస్తున్నారు. సిసి కుంట పోలీస్ స్టేషన్ పరిధిలో లాల్‌కోట చెక్‌పోస్టు వద్ద నిర్వహించిన తనిఖీల్లో కర్ణాటక రాష్ట్రం గంగావతికి చెందిన రాజ్యసభ అనే వ్యక్తి దగ్గర నుంచి సరైన రసీదులు లేనందున నగదును సీజ్ చేసినట్లు ఎస్సై శేఖర్ తెలిపారు. అతన్ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

### ఇయర్‌ఫోన్స్ పెట్టుకొని పట్టాలపై వాకింగ్..

## గూడ్స్‌బండి ఢీకొని యువకునికి తీవ్ర గాయాలు

**నారాయణపేట ప్రతినిధి,అక్టోబరు 25 ప్రభాతవార్త :** చెవుల్లో ఇయర్ ఫోన్స్ పెట్టుకొని వాకింగ్, ప్రయాణం చేయడం హానికరమని చెబుతున్నా నిర్లక్ష్యంతో పట్టాలపై వాకింగ్ చేయడంతో నవీన్‌రెడ్డి అనే యువకుడు గూడ్స్ బండి ఢీకొని ఎడమచేయి కోల్పోయిన సంఘటన మక్తల్ రైల్వే స్టేషన్ దగ్గర బుధవారం ఉదయం 6.30 గం.లసమయంలో జరిగింది. మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన నవీన్‌కుమార్‌రెడ్డి వాకింగ్‌కు వెళ్తూ రైలు పట్టాలపై ఇయర్ ఫోన్ పెట్టుకుని దర్జాగా పాటలు వింటున్న సమయంలో వెనుక నుండి గూడ్స్ రైలు ఆ యువకుడిని ఢీకొట్టడంతో ఎడమచేయి అక్కడికక్కడే తెగిపడడంతో తీవ్ర రక్త స్రావమైంది. అక్కడున్న స్థానికులు ఆ యువకుడిని మక్తల్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## చెల్లపాడులో ఇంటింటికి బీఎస్పీ

**చిన్నంబావి,అక్టోబరు 25 ప్రభాతవార్త :** చిన్నంబావి మండల పరిధిలోని చెల్లెపాడు గ్రామంలో ఇంటింటికి ఏనుగు గుర్తు ప్రచార కార్యక్రమంలో చిన్నంబావి మండల నాయకులు, కొల్లాపూర్ అసెంబ్లీ నాయకులు పరమాల ప్రకాష్ పాల్గొన్నారు. బహుజన రాజ్యం రావాలంటే ఏనుగు గుర్తుకు ఓటువేయాలని మహిళలకు ఒక ఎకరా పొలం రావాలంటే ఏనుగుకు ఓటు



వేయాలన్నారు. కార్పోరేట్ స్కూల్, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే ఏనుగు గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పవన్ స్వేరో, మండల కోశాధికారి రామకృష్ణ, నాగులు నరేష్, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు చేయండి..

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి.రవినాయక్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 25 ప్రభాతవార్త :** నవంబరు 3 నుండి శాసనసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతున్న దృష్ట్యా రిటర్నింగ్ అధికారులు నామినేషన్ల ప్రక్రియకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్ అన్నారు. బుధవారం ఆయన శాసనసభ ఎన్నికలకు సంబంధించి వివిధ అంశాలతో పాటు, నామినేషన్లపై రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ముందుగా జిల్లా కలెక్టర్ కొత్త ఓటరుగా నమోదు చేసుకున్న దరఖాస్తులు, ఫారం 8పై సమీక్షిస్తూ ఇంకా ప్రాసెస్ చేయాల్సి ఉన్న ఫారాలన్నింటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. రిటర్నింగ్ అధికారులు ఆక్సిలరీ పోలింగ్ స్టేషన్ల ప్రతిపాదనలను తక్షణమే పంపించాలని, అయితే ఇదివరకు ఉన్న ఆవరణలోనే ఆక్సిలరీ పోలింగ్ స్టేషన్లు ఉండాలని ఆయన తెలిపారు. నవంబరు 3 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతున్న దృష్ట్యా అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ముందే చేసుకోవాలని, తగినన్ని నామినేషన్ పత్రాల సెట్లు, ఇతర సామాగ్రి, రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో నామినేషన్ల స్వీకరణకు తగు ఏర్పాట్లు, సిబ్బంది వంటివి సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బందికి ఇచ్చే శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల విధులు



విసిలో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి రవినాయక్

నిర్వహించేందుకు జారీ చేసిన ఉత్తర్వులు అందరికి అందేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత నోడల్ అధికారితోపాటు, జిల్లా అధికారులను ఆదేశించారు. ఏ ఒక్కరికి ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వొద్దని, అందరు తప్పనిసరిగా విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సువిధ ద్వారా ఎప్పటి దరఖాస్తులకు అప్పుడే అనుమతులివ్వాలని, ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్‌లో ఉంచవద్దని ఆదేశించారు. ఇప్పటివరకు సి విజిల్ ద్వారా 7 దరఖాస్తులు రాగా 7 పరిష్కరించినట్లు అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సి విజిల్‌పై ఇంకా ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, అదేవిధంగా 1950 టోల్‌ఫ్రీ నంబర్‌పై సైతం అవగాహన కల్పించాలని, 1950 కింద వచ్చిన ఫిర్యాదులన్నింటిని పరిష్కరించాలని, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్‌ను రిటర్నింగ్ అధికారులు, పోలీసు అధికారులతో సంప్రదించి పంపించాలని, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాల పనితీరు ఇంకా పెంచాలని ఆదేశించారు. అదేవిధంగా ఓటుహక్కు, ఓటు ప్రాధాన్యత, ఓటరు నమోదు అంశాలపై స్వీప్ నోడల్ అధికారి జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జిల్లా ఎన్నికల ప్రణాళికను వెంటనే పంపాలని, వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీ చేయించేందుకు ఇప్పటినుంచే ఏర్పాటు చేయాలని పిడబ్ల్యుడి ఓటర్లు ఇతర ఓటర్లు సంక్షేమంపై తీసుకున్న చర్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. జిల్లాస్థాయి ఫిర్యాదుల కమిటి ఇప్పటివరకు 65 కేసులకు సంబంధించి నగదు సీజ్‌చేసి 42 కేసులకు సంబంధించి నగదు విడుదల చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రతి నోడల్ టీం ఇతర నోడల్ అధికారులు, జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి సమస్యలు లేకుండా ఎన్నికలను సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ పునరుద్ఘాటించారు. జడ్చర్ల రిటర్నింగ్ అధికారి, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, మహబూబ్‌నగర్ రిటర్నింగ్ అధికారి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, నోడల్ అధికారులు, తహసిల్దార్లు తదితరులు ఈ విడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో 100 రోజుల్లో 6 గ్యారంటీ పథకాలు అమలు..

**బిఆర్ఎస్ పార్టీని ఇంటికి సాగనంపాలి**

**కొండేరు, ఎర్రవల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించిన**

**కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్**

**ఇటిక్యాల,అక్టోబరు25 ప్రభాతవార్త:** వచ్చేనెల నవంబర్ 40వ తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి టిఆర్ఎస్ పార్టీని ఇంటికి సాగనంపాలని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే సోనియాగాంధి, రాహుల్‌గాంధి ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ప్రజలకు వివరించారు. గురువారం మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలో గల ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత ఎర్రవల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్ ప్రచారం నిర్వహించారు. అనంతరం కొండేరు గ్రామంలో యువ నాయకుడు పోతురాజు సోమనాద్రి కాంగ్రెస్ పార్టీలో కోరుతుండగా వారి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌కు స్టేజీలో ఘనస్వాగతం పలికారు. అక్కడినుండి ఓపెన్ టాప్ జీప్‌లో సెంటర్ దగ్గరకు భారీ ర్యాలీతో చేరుకుని అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్, యువ నాయకుడు పోతురాజు సోమనాద్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణలో యువకులను, మహిళలను వర్గాల ప్రజలకు మోసం చేసిందని ఎన్నికల ప్రచారంలో మరోసారి మాయమాటలు చెప్పి ఓట్లు అడిగేందుకు వస్తారని వారికి ఈసారి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇచ్చి తనను ఎమ్మెల్యేగా అలంపూర్ నుండి గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం నవంబర్ 9వ తేదీన ఏర్పడుతుందని అధికారం రాగానే వంద రోజుల్లోనే 6 గ్యారంటీ పథకాలైన రైతులకు 2 లక్షల రుణమాఫీ,ఇంటి నిర్మాణంతో పాటు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం, మహిళలకు నెలకు రూ.2500లు, ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా కింద ఏడాదికి ఎకరానికి 15వేల రూపాయలు, నిరుద్యోగ భరోసా కింద ప్రతి యువకునికి నెలకు రూ. 3016 చొప్పున అన్ని వర్గాల ప్రజలకు అనేక రకాల సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే అన్ని రకాల వ్యాపారాలు చేస్తూ ప్రతి పనికి కమిషన్ తీసుకుంటూ అలంపూర్ అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీని ఇంటికి సాగనంపి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ రవి, రుక్మానందరెడ్డి, మెడికల్ మద్దిలేటి, వెంకటేష్ యాదవ్, జైపాల్‌రెడ్డి, రాజకుమార్, రామచంద్రారెడ్డి, వెంకటేష్, పోతురాజు, సోమనాద్రి, రుక్మానందరెడ్డి, కుమార్ ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.



కొండేరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న సంపత్‌కుమార్

# అభివృద్ధి చేశాను మరో అవకాశం ఇవ్వండి..

**మారుమూల ప్రాంతమైన కొల్లాపూర్‌కు పీజీ కళాశాల తీసుకొచ్చాను**

**ప్రతి గుంట, సెంటుకు సాగునీళ్లు అందించాను**

**నియోజకవర్గంలో డబుల్ రోడ్లు మంజూరు ఘనత తనదే**

**బెక్కం గ్రామానికి ఆర్టీసి బస్సు కల్పించలేని అసమర్థ ఎమ్మెల్యే**

**మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**చిన్నంబావి,అక్టోబరు 25 ప్రభాతవార్త :** కొల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసింది తానేనని విద్య, వైద్య, రవాణా, సాగునీటి రంగంలో ఘనమైన అభివృద్ధి తానే చేశానని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం చిన్నంబావి మండలం బెక్కెం గ్రామంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సమావేశానికి విచ్చేసిన ఆయన గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు తనకే ఉందని ముమ్మాటికి నియోజకవర్గ అభివృద్ధి కోసం నలుగురు ముఖ్యమంత్రుల దగ్గర క్యాబినెట్ మంత్రిగా ఉంటూ విద్య, వైద్య, రవాణా, సాగునీటి రంగంలో అధమ స్థానంలో ఉన్న కొల్లాపూర్ నియోజకవర్గాన్ని ప్రథమస్థానంలోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. బెక్కెం గ్రామానికి కనీసం ఆర్టీసి బస్సును సైతం కల్పించలేని అసమర్థుడు ఎమ్మెల్యే అన్నారు. ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తున్న ఎమ్మెల్యేను ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. గ్రామంలో బిఆర్ఎస్, ఇతర పార్టీల నుంచి జూపల్లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో సుమారు 70 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు తాను ఎప్పుడు మభ్యపెట్టే హామీలు ఇవ్వలేదని ప్రజల ఆకాంక్షలమేరకు నడుచుకుని నియోజకవర్గ అభివృద్ధి కొరకు కృషి చేశానని ప్రజలను నమ్మించి ఓట్లేయించుకుని అమ్ముడుపోయిన నాయకులకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు ప్రజలకు పిలుపునిచ్చారు. బెక్కెం గ్రామానికి చెందిన వివిధపార్టీలకు చెందిన నాయకులు డిఎస్ రాము, కృష్ణ, కృష్ణయ్య, చెన్నయ్య, బండారు తిరుపాలు, బండారు రాముడు, జమ్ములు, వీరపోగు కురుమయ్య, బ్యాంకు బిచ్చన్న,వార్డు మెంబర్ కురుమూర్తి, అన్నలదాసు, రాజు, కె. రాముడు, చిన్న వెంకటస్వామిలతో పాటు దాదాపు 70 మందికి పైగా కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరిన దృశ్యం

# ప్రజా అవసరాలను మరిచిన కొల్లాపూర్ నేతలు:సింగోటం రామన్న

**కొల్లాపూర్,అక్టోబరు 25 ప్రభాతవార్త :** కొల్లాపూర్ నియోజకవర్గంలో నేతలు ప్రజా అవసరాలు మరిచి వ్యక్తిగత, స్వలాభ అభివృద్ధి కోసం ప్రజలను మోసం చేస్తున్నారని వచ్చే ఎన్నికల్లో నేతలకు బుద్ధి చెప్పాలని సింగోటం రామన్న అన్నారు. బుధవారం హైదరాబాద్ రహెమత్‌నగర్ ప్రాంతంలో నివసిస్తున్న కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురిని సింగోటం రామన్న కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వారితో కలిసి మాట్లాడుతూ ప్రస్తుతం పాలకులు మనలాంటి పేద, మధ్య తరగతి ప్రజల అవసరాలను మరిచి కేవలం వారి స్వలాభం కోసం వారి రాజకీయ ఉనికి కోసం అందరికి ఆశలు చూపి మోసం చేస్తున్నారని దీనిని ప్రజలు గమనించాలని కోరారు. మన కొల్లాపూర్ నియోజకవర్గంలో ఎంత మందికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మనం గమనించాలని అన్నారు. ఎంతకాలం మనం మన ఊరిని, మన ఇంటిని, మన పొలాన్ని వదిలి ఇక్కడ హైదరాబాద్‌లో బ్రతకాలో మనం ఈ దుర్భరమైన జీవితాన్ని ఎందుకు జీవించాలో ఆలోచించుకోవాలని అన్నారు. డబ్బు ఉన్నోడేమో ఉన్నోడిగానే పైకి ఇంకా పైకి ఎదుగుతున్నప్పుడు మనం ఏమో ఉన్న ఊరిని వదిలి చాలీ చాలని బతుకులతో ఈ నగరంలో రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో ఇంకా ఎంతకాలం బ్రతకాలో ఆలోచించండని అన్నారు. ప్రస్తుతం ఎన్నికలు వస్తున్నాయి ఎన్ని ఏండ్లు మనకోసం ఏం చేయని అదే నాయకులు మళ్లీ మన దగ్గరికి వస్తారని తమకే ఓటువేసి గెలిపించాలని కోరతారు తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. నిరుపేదలకు అండగా నిలిచే నాయకుడిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సింగోటం రామన్న వ్యక్తిగత కార్యదర్శి శ్రీకాంత్ నాగరాజు, సాయి, సందీప్‌మూర్తి, సందీప్ యాదవ్, లాల్, మొహ్మద్, అజ్మాత్‌భాయ్, శాంసంగ్ సత్యం, శ్యాముల్ పాల్గొన్నారు.



రహమత్‌నగర్ బస్తీ
వాసులతో కలిసి మాట్లాడుతున్న సింగోటం రామన్న

# బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు:తహసిల్దార్

**చిన్నచింతకుంట,అక్టోబరు 25 ప్రభాతవార్త :** మండలంలోని అల్లిపూర్, దమగ్నాపూర్, లాల్‌కోట, చిన్న వడ్డెమాన్, పెద్ద వడ్డెమాన్, అమ్మాపూర్, దమగ్నాపూర్ గ్రామాలలో బెల్టు షాపులలో మద్యం విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల తహసిల్దార్ సి. కృష్ణయ్య, మండల ఎక్సైజ్ ఎస్సై సుష్మ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎదుట ఆయా గ్రామాలలో బెల్టు షాపులు విక్రయించే యజమానులపై తహసిల్దార్ బైండోవర్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామాలలో విచ్చలవిడిగా బెల్టు షాపులలో మద్యం విక్రయించే యజమానులు ఎక్కడ పడితే అక్కడ అమ్మిన వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని బెల్టు షాపు యజమానులు ఎన్నికల నియమావళి ఖచ్చితంగా పాటించాలని లేనిపక్షంలో వారిపై దండన తప్పదని ఆయన హెచ్చరించారు. బెల్టు షాపులో మద్యం విక్రయించిన యజమానులపై ఎన్నికల నిబంధనల ప్రకారం 6 నెలలు జైలు శిక్షతోపాటు రూ. ఒక లక్ష రూపాయలు కూడా జరిమానా విధించడం జరుగుతుందని తహసిల్దార్ హెచ్చరించారు. తహసిల్దార్ ఎదుట బెల్టు షాపుల యజమానులు బైండోవర్ అవుతున్నారు కాని యధావిధిగా వైన్ షాపులో మద్యం కొనుగోలు చేసి బెల్టు షాపులలో విక్రయాలు కొనసాగిస్తున్నారని అలాంటి బెల్ట్ షాపులపై కఠినంగా వ్యవహరిస్తామని తహసిల్దార్ హెచ్చరించారు.



తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

# అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌లోకి చేరికలు:ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

**కొల్లాపూర్,అక్టోబరు 25 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతలపల్లి జగదీశ్వర్‌రావు స్వగ్రామం ముష్టిపల్లికి చెందిన అయ్యగారి బాలయ్య, సాల్వాది నాగరాజు, గుర్రల బాలయ్య, ఐదవ వార్డు మెంబర్ పరశురాముడు, సాల్వాది చంద్రయ్యలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అలాగే వీపనగండ్ల మండలం గోపాల్‌దిన్నె గ్రామానికి చెందిన జగదీశ్వర్‌రావు ముఖ్య అనుచరులు సహదేవ్, వినోద్‌తో పాటు గ్రామానికి చెందినయువకులు మహేష్,బాలక్రిష్ణ, కురుమూర్తి, చందు, జుర్రు మల్లేష్, 20 మంది యువకులు ఎమ్మెల్యే బీరం సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వా నించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీఎం కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ముఖ్య మంత్రి ఆశీస్సులతో కొల్లాపూర్ ప్రాంతం అభివృద్ధిలో పరుగులు తీస్తుందని సీఎం కెసిఆర్‌కి ధన్యవాదాలు తెలియజేసి పార్టీని నమ్మి పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు ఎలాంటి సమస్య వచ్చిన అండగా ఉంటానని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు వీపనగండ్ల మండల రైతుబంధు సమితి అధ్యక్షులు ముంత మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు.



టిఆర్ఎస్ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

## కౌకుంట్లలో గడపగడపకు బీఆర్ఎస్ మేనిఫెస్టో

**దేవరకద్ర,అక్టోబరు 25 ప్రభాతవార్త:** కౌకుంట్లలో బుధవారం బీఆర్ఎస్ నాయకులు గడపగడపకు బీఆర్ఎస్ మేనిఫెస్టో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇంతవరకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను గ్రామస్థులకు వివరించారు.వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని నాయకులు ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మల శేఖర్‌రెడ్డి,గాండ్ల శ్రీకాంత్,యంపీటీసీ కిష్టన్న,శివకుమార్‌లతో పాటు గ్రామ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే...

**వెల్దండ,అక్టోబర్25 ప్రభాతవార్త:**రాష్ట్రంలో వచ్చేదికాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థి,ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వెల్దండ మండల పరిధిలోని గొల్లొ నిపల్లి గ్రామానికి చెందిన 20మంది కార్యకర్తలు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో చేరారు. పార్టీలో చేరినవారికి పార్టీకండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేదలకున్యాయం జరుగుతుందని,బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలతో ప్రజలు విసుగు చెందారని, నియోజకవర్గంలో రోజురోజుకు కాంగ్రెస్ పుంజుకుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు భరోసాగా, అండగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కలిసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**వెల్దండ,అక్టోబర్25 ప్రభాతవార్త:**దసరా శరన్నవరాత్రోత్సవ ముగింపు వేడుకల్లో భాగంగా ఎదురుకోళ్ల, సద్దుల బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలు ఆడి స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. మంగళవారం రాత్రి ఎదురుకోళ్ల ఉత్సవాలు ప్రారంభమై మధ్యరాత్రి ముగిశాయి. బుధవారం సద్దుల బతుకమ్మ వేడుకలతో వేడుకలు ముగిశాయి. చెరువు వద్ద గౌరమ్మకు పురోహితులు ప్రత్యేక పూలు నిర్వహించి బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో మహిళలు, భక్తులు తదితరులు ఉన్నారు.

## దుర్గామాతకు ప్రత్యేక
## పూజలు నిర్వహించిన గోలి శ్రీనివాస్‌రెడ్డి

**వెల్దండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిష్టించిన దుర్గామాత వద్ద ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ గోరటి శ్రీనివాస్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ భక్తి ద్వారానే ముక్తి లభిస్తుందని, నిత్య పూజలతో శాంతి సామరస్యం ఏర్పడతుందన్నారు. అదే విధంగా పెద్దమ్మ దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గోలి శ్రీనివాస్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్, మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్, నాయకులు గోపాల్‌నాయక్, గణేష్, సుభాష్, మల్లేష్, యాదయ్య, రాఘవేందర్, తదితరులు ఉన్నారు.